# అన్న మరణవార్త విని చెల్లెలు మృతి - అనాధలుగా మారిన చిన్నారులు

అమడగూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అమడగూరు మండలం జవకల గ్రామానికి చెందిన అంజనమ్మ అన్న మరణవార్త విని అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. జవకల గ్రామంలో నివాసం ఉండే దేరంగుల నారాయణస్వామి కడుపు నొప్పితో బాధపడుతుండగా అతన్ని చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నారాయణస్వామి మృతి చెందాడు. ఇతనికి భార్య, ఒక కుమారుడు వున్నారు. అయితే భార్య కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో మంచానికి పరిమితమైంది.

తండ్రి చనిపోయి తల్లి అనారోగ్యంతో ఉండడంతో కొడుకు నందీష్ (13) పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అయితే అదే ఊరిలో వున్న నారాయణస్వామి చెల్లెలు రేపన అంజనమ్మ అన్న మరణవార్త వినగానే ఆమె శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందింది. ఆమె భర్త ఏడాది క్రితమే మృతి చెందడం జరిగింది, ఆమెకు కూతురు జనని వుంది. అయితే తల్లిదండ్రులు మృతి చెందడంతో చిన్నారి జనని అనాధగా మారింది. మృతి చెందిన వారి అంత్యక్రియలకు మండల వడ్డెర్ల సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు వలి ్లపి అమరనాథ్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు కూడా వడ్డెర్ల సంఘం చేదోడుగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని వడ్డే ఓబన్న ఆశయ సాధన కమిటీ సభ్యులకు తెలిసిన వెంటనే వారు హుటాహుటిన బయలుదేరి ఇరు కుటుంబాలకు తక్షణ సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వల్లిపి అమర, మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు పిఆర్‌పి రమణ, ఉపాధ్యక్షులు గుర్రంకొండ తిరుపాల్, ప్రధాన కార్యదర్శి జయరాం, పిఆర్‌పి మాజీ కన్వీనర్ గుర్రంకొండ సోమశేఖర్, కోశాధికారి ఇడగుట్ట రామప్ప, కార్యదర్శి గుర్రంకొండ రవీందర్, తదితర మండల వడ్డెర సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




మృతి చెందిన అన్నాచెల్లెలు (ఫైల్‌ఫోటోలు)



చిన్నారికి ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

# ఘనంగా వైఎస్ఆర్‌సిపి నేత ఎంజి రెడ్డి జన్మదిన వేడుకలు

తనకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్‌సిపి నేత ఎంజి రెడ్డి జన్మదిన వేడుకలను తనకల్లు మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు, సెక్యూరిటీ గార్డులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అంతకుముందు పార్టీ నాయకులు దేశాయి సంజీవరెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా మండల కన్వీనర్ మబ్బు అశోక్‌రె డ్డి మాట్లాడుతూ ఎంజి రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుండడం హర్షించతగిన విషయమన్నారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే కొక్కంటి క్రాస్‌లో భారీ కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. కదిరిలోని మాధవ గురుకులం సేవా భారతిలో పార్టీ యువ నాయకులు వినోద్ ఆధ్వర్య ంలో కేక్ కట్ చేసి, చిన్నారులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమ ంలో మహిళా విభాగం అధ్యక్షురాలు విజయలక్ష్మి, సర్పంచులు సరస్వతి, రామచం ద్రారెడ్డి, నాయకులు భక్తవత్స లరెడ్డి, నాగభూషణరెడ్డి, నిజాం, నరేంద్ర, హరినా థ్‌రెడ్డి, సూరి, బాబ్జాన్, అమీర్, రామకృష్ణ, నరసింహారెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, చంద్రమో హన్, మాధవరెడ్డి, బయరెడ్డి, నారాయణస్వామి, కొండయ్య, భాను, మోహన్, విజయ్‌కుమార్, శివ, హరి, రమేష్‌నాయక్, జగదీష్, తులసమ్మ, సాదిక్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంజి రెడ్డి, వైసీపీ నాయకులు



. రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీచేస్తున్న వైసిపి నాయకులు

# మండలంలో రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాం

## - మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వరరెడ్డి

నంబులపూలకుంట, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలను, యూరియా అందుబాటులో ఉన్న 4 రైతుసేవా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వరరెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణ యజమానుదారులకు ఎప్పటికప్పుడు యూరియా లభ్యత సమాచారాన్ని వ్యవసాయ అధికారికి తెలియజేస్తూ అలాగే కృత్రిమ కొరత సృష్టించి ఎంఆర్పి కంటే అధిక ధరలకు అమ్మినట్లు అయితే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. అలాగే ఎరువులు ఈపాస్ మిషన్‌కు, ఫిజికల్ స్టాక్ కు సరి సమానంగా ఉండాలని షాపు బయట స్టాక్ బోర్డులో లభ్యత, ధరల వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. అలాగే మండల ంలోని 8 రైతు సేవా కేంద్రాలకు గాను 4 రైతు సేవా కేంద్రాలలో యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచామని మిగతా ఆర్‌ఎస్కేల కు సోమవారం లోపు అందుబాటులో ఉంచుతామని వారు తెలిపారు. అలాగే ప్రతి రైతుకు పంట వేసినంతవరకే సరిపడ యూరియా ఇవ్వాలని మోతాదుకు మించి యూరియాని వాడరాదని వారి హెచ్చరించారు. అలాగే ఎప్పటికప్పుడు కియోస్కో సేల్స్, డిబిటీ సేల్స్ పూర్తి చేసి స్టాక్ రిజిస్టర్ లో అమ్మకం, నిల్వల సమాచారా న్ని ప్రతిరోజు సాయంత్రం 5 గంటల్లోపు మండల వ్యవసాయ అధికారికి తెలపాలని వారు హెచ్చరించారు.



దుకాణాల్లో యూరియాను తనిఖీ చేస్తున్న ఏఓ వి.లోకేశ్వర్‌రెడ్డి

# దళితుల మధ్య చిచ్చుపెట్టిన రాజకీయ నాయకులను బహిష్కరించాలి

తనకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తనకల్లు మండలం ముత్యాలవాండ్లపల్లి దళితుల మధ్య చిచ్చుపెట్టే రాజకీయ నాయకుల్ని బహిష్కరించాలి ఎస్‌సి, ఎస్‌టి జిల్లా మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యులు చెరుకూరు గంగులయ్య తెలిపారు. ముద్దాయిపై జరిగిన అన్యాయానికి శనివారం అంబేద్కర్ సర్కిల్‌లో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ తోపు పారేసు ఆధ్వర్యంలో దళిత సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. గతవారం ముత్యాలవారిపల్లిలో జరిగిన సంఘటన చాలా బాధాకరమని ఒక రాజకీయ నాయకుడి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో ఒక సంఘటన జరగడం ఒక గర్భవతిని ఘర్షణలో పక్కకు పట్టి తోయడం వంటి సంఘటనలు జరిగినాయి. ఇదే ఆసరాగా తీసుకున్న అవకాశానికి పొంచి ఉన్న రాజకీయ నాయకులు. దాయాదుల మధ్య చిచ్చు పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. పోలీసులు కూడా నిజ నిర్ధారణ తెలుసుకోకుండా హత్యాయత్నం కేసు కట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇదే సంఘటన అగ్రవర్ణాల్లో జరిగి ఉంటే దానిని పత్తా లేకుండా మాఫీ చేసే వాళ్ళు. అయితే ఉగ్రవాది మాదిరి చేతులకు బేడీలు వేసి కదిరి టౌన్ అంతా తిప్పేవారా.? విచారణ చేయకుండా, డాక్టర్ రిపోర్టు లేకుండా, పల్లెలో విచారణ లేకుండా, రాత్రిపూట పట్టుకుని రావడము ఇలాంటి సంఘటనలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రశాంతంగా ఉన్న పచ్చని పల్లెల్లో రాజకీయ చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. న్యాయం జరగకపోతే ఎస్‌సి ఎస్‌టి నేషనల్ కమీషనర్, మానవ హక్కుల పరిరక్షణ జాతీయ కమీషనర్‌ను ఆశ్రయిస్తామని తెలియచేశారు. అనంతరం తనకల్లు ఎస్ఐ గోపికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ మండల కన్వీనర్ నరసింహులు, కొండయ్య, విజయ్‌కుమార్, పుప్పాల అంజి, శంకర, రజిని, ముత్యాలవారిపల్లి గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్ఐకి వినతిపత్రం ఇస్తున్న చెరుకూరు గంగయ్య, తదితరులు

# సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎస్ఐ

అమడగూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

అమడగూరు మండల పరిధిలోని గుండువారిపల్లి గ్రామంలో ఎస్ఐ గోపాలకృష్ణ శనివారం గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోకి ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు వస్తూపోతుంటే వెంటనే పోలీసులకు తెలియజేయాల న్నారు. చిన్నపిల్లలకు ముఖ్యంగా ఆడపిల్లలకు వివాహాలు చేయకూడదని గ్రామాల్లో ఎటువంటి సమస్యలు వున్నా వెంటనే పోలీసులకు తెలపాలని గొడవలు పడకుండా గ్రామస్తులు ఐక్యంగా వుండాలన్నారు.

వాహనాలు నెంబర్ ప్లేట్ లేకుండా ఆర్‌సి, హెల్మెట్ లేకుండా తిరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువకులు ఆడపిల్లలను అసభ్యకరంగా మాట్లాడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి

చిలమత్తూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్టణంలో జరగనున్న సిఐటియు 18వ అఖిల భారత జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెడ్‌పి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన జీప్ జాత శనివారం మధ్యాహ్నం చిలమత్తూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల అంగన్‌వాడి, ఆశా, పంచాయతీ, పారిశుధ్య కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు పెంచకుండా, హక్కులు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం చేస్తేనే హక్కులు సాధించుకోవచ్చని, ఆ దిశగా సిఐటియు 18వ జాతీయ మహాసభలు కీలక మలుపుగా నిలవనున్నాయని తెలిపారు. ప్రతి కార్మికుడు, ఉద్యోగి మహాసభలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాము, సిఐటియు మండల కన్వీనర్ రామచంద్ర, కో కన్వీనర్ వెంకటేష్, లేపాక్షి సిఐటియు నాయకులు కృష్ణమూర్తి, గోరంట్ల సిఐటియు నాయకులు కమల్‌బాష, అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి శోభ రాణి, వనజ, షబానా, అశ్వర్ధమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



జీపుజాతలో పాల్గొన్న సిఐటియు నాయకులు

# శ్రీరంగనాథునికి విశేషపూజలు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథునికి శనివారం విశేషపూజలు నిర్వహించారు. ధనుర్మాసం 12వ రోజు పురస్కరించుకుని ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరిం చి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు ఆలూరుకోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

**నేడు కళ్యాణోత్సవం :** ధనుర్మాసం పురస్కరించుకుని ఆలూరుకోనలో ఆదివారం ఉదయం 9గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చను న్నారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి అన్నప్రసా దం స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డిలు తెలియచే శారు.



శ్రీరంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

# వైసిపి నాయకుడు సూర్యతేజరెడ్డిని పరామర్శించిన విఆర్ రామిరెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

దాడిలో గాయపడిన వైసిపి కార్యకర్త సూర్యతేజరెడ్డిని శనివారం వైసిపి నియోజకవర్గం మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని విఆర్ రామిరెడ్డి భరోసా కల్పించారు.



సూర్యతేజరెడ్డిని పరామర్శిస్తున్న విఆర్ రామిరెడ్డి

# సంఘం సభ్యుల జీవనోపాధి కోసమే ఈ నారి సిఆర్‌పిల ఎంపిక - ఏపిఎం చంద్రశేఖర్

యాడికి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రం వెలుగు కార్యాలయంలో శనివారం ఏపిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ నారి సిఆర్‌పిల ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో 41 గ్రామైక్య సంఘాలు ఉన్నట్లు 25 సంఘాలలోపు 15 గ్రామ సంఘాలు 25 సంఘాలపైన ఉన్న గ్రామ సంఘాలు 26 ఉన్నట్లు ఆయన తెలిపారు. సెర్ప్ అధికారి వాకాటి కరుణ ఆదేశాల మేరకు 25 సంఘాల లోపల ఉన్న గ్రామ సంఘాలకు ఇద్దరు ఈ నారి సిఆర్‌పిలు, 25 అంతకన్నా ఎక్కువ సంఘాలు ఉన్న గ్రామైస్య సంఘాలకు 10 సంఘాలకు ఒక ఈ నారి ఇద్దరు సిఆర్‌పిలు పనిచేసే విధంగా ఎంపిక చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన సిఆర్‌పిలకు ఒక రోజుకి 300 రూపాయలు నెలలో ఐదు రోజులు వారి గ్రామంలో వారి సంఘాల కోసం జీవనోపాదులు గుర్తించి, సంఘం సభ్యులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మన డబ్బులు - మన లెక్కలు పది సంఘాలకు ఒకరు పని చేస్తా రని ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్ష రాలు నసీమా, సీసీలు సుధాకర్‌రావు, మల్లికార్జున, పుల్లయ్య, లక్ష్మయ్య, పద్మావతి, సిబ్బంది ప్రియాంక, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపిఎం చంద్రశేఖర్

# మున్సిపల్‌కాంట్రాక్ట్ ఉద్యోగి సాయికిరణ్ ఆత్మహత్య

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని స్టేట్‌బ్యాంక్ మెయిన్‌బ్రాంచ్ సమీపంలో నివాసం వుంటున్న మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగి సాయికిరణ్ (32) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయికిరణ్ తండ్రి దాశరథి మున్సిపల్ రెవెన్యూ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. దాశరథి ఆయన భార్య మాధవి అనారోగ్యం కారణాలతో ఆసుపత్రిలో చెకప్ చేయించుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో సాయికిరణ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చుట్టుపక్కల వారు గమనించి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటావుటిన తాడిపత్రికి చేరుకుని ఆత్మహత్య చేసుకున్న కుమారుడు సాయికిరణ్ మృతదేహం వద్ద విలపించారు. విషయం తెలుసుకుని ఏఎస్ఐ రాజశేఖర్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని విచారించారు. ఆత్మహత్యకు అనారోగ్య సమస్యలా లేక మరేదైనా కారణం వుందా అన్నది తెలియాల్సి వుంది. సాయికిరణ్ ఆత్మహ త్యకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గౌస్‌బాష తెలిపారు.

# బాలికల వసతి గృహంలో తిష్ట వేసిన సమస్యలు

యాడికి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పలు సమస్యలు తిష్ట వేసినట్లు స్థానికులు తెలిపారు. వీటిపై పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు వార్డెన్ జ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆమెను అడిగి పలు సమస్యలు తెలుసుకున్నారు. వార్డెన్ జ్యోతి మాట్లాడుతూ గత మూడు నెలలుగా నైట్ వాచ్ మెన్ లేరని, ఒక వంట మనిషి, పనిమనిషి, బాలికలకు రాత్రి వేళల్లో కాపలా ఉంటున్నట్లు తెలిపారు. నైట్ వాచ్ మెన్ ఉంటే బాలికలకు రక్షణ ఉంటుందన్నారు. అదనపు పనిమనిషిని ఒకరిని నియమస్తే ప్రస్తుతం ఉన్నవారికి పని ఒత్తిడి తగ్గుతుందని వార్డెన్ చెప్పుకొచ్చినట్లు వారు తెలిపారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించు ఫిర్యాదుల దినోత్సవంలో ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, అధికార ప్రతినిధి చిరంజీవి మాదిగ, డేవిడ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



వార్డెన్‌తో మాట్లాడుతున్న నాయకులు

# రేషన్ బియ్యం పట్టివేత

పుట్లూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

యల్లనూరు మండలం గొడ్డుమర్రికి చెందిన కేదర్ నాగన్న ఆటో డ్రైవర్ గత పది రోజుల నుండి పుట్లూరు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజల నుండి తక్కువ ధరకు సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని ముదిగుబ్బకు తంలిస్తుండగా నారాయణ రెడ్డి పల్లి క్రాస్ వద్ద ఆటోను పోలీసులు సీజ్ చేశారు. అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు జరిపి 450 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

# ఐజి నగర్ లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

అనంతపురం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయతీలోని కళ్యాణ్ దుర్గం రోడ్డు నుంచి ఐజి కాలనీ వరకు మబ్బు కొట్టాలు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం రూ.35 లక్షల తో సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ దివాకర్, పీ ఆర్ ఏ ఈ మరియు అనంతపురం రూరల్ మండలం కన్వీనర్ జింకా సూర్యనారాయణ మరియు క్లస్టర్ ఇంచార్జ్ జయ కృష్ణ, కక్కలపల్లి కాలనీ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మరియు రాష్ట్ర డైరెక్టర్ లక్ష్మీదేవి , పంచాయతీ కార్యదర్శి దివాకర్, కక్కలపల్లి కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.

# రెవిన్యూ గ్రామసభ

గాండ్లపెంట డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంచాయతీలో తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామ సభపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది పంచాయతీలో ర్యాలీ నిర్వహించి రైతులకు రెవెన్యూ సంబంధించి సమస్యలు ఉంటే గ్రామ సభలో పరిష్కరించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రంథాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న గ్రంథాలయ అధికారి పి.రమ

తనకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తనకల్లు శాఖ గ్రంథాలయాన్ని శనివారం ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.రమ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆమె గ్రంథాలయాన్ని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ సెస్సు వసూలుకు కృషి చేయాలని ఆమె గ్రంథాలయాధికారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.మస్తాన్‌వలి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# స్టాంప్‌రైటర్లతో జె.సి సమావేశం



స్టాంప్‌రైటర్లతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని స్టాంప్‌రైటర్లతో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద వున్న మున్సిపాలిటీ స్థలంలోని రూములు కావాల్సిన స్టాంప్‌రైటర్లతో ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేలం పాటలో రూములు నిర్ణయించి అర్హులైన వారికి కేటాయిస్తామని ఆయన సూచించారు.

# శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి ప్రత్యేకపూజలు

పెద్దవడుగూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్న కేశవ స్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని స్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామిని అలంకరించిన దృశ్యం

# విద్యార్థులకు దుస్తుల పంపిణీ.

అనంతపురం రూరల్, డిసెంబర్ 27 ప్రభాతవార్త

నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్. డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవా శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో 9 మంది విద్యార్థులకు కొత్త దుస్తులు అందించారు. శనివారం కోవూరునగర్ లో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ ఆశ్రమంలో విద్యార్థులకు ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసులు సతీమణి ధనలక్ష్మి వారి కుమారుడు గోకుల్ పుట్టినరోజు సందర్భంగా వీరి సాకారంతో తొమ్మిది మంది విద్యార్థులకు నూతన దుస్తులు అలాగే ఆశ్రమ విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవాభావం అలవర్చుకోవాలన్నారు. కోపం ఆవేశం వీటికి దూరంగా ఉంటూ వినయ విధేయతలతో జీవించాలని, విద్యార్థులకు సూచించారు. మనం ఒక్కటే కాకుండా అందరూ బాగుండాలని మనస్తత్వాన్ని కలిగి ఉండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. వీలున్న ప్రతి ఒక్కరూచదువుకుంటున్న విద్యార్థులకు ఏదో ఒక రూపంలో వారి అవసరం నిమిత్తం సహాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు శ్రీ స్వామి సత్యాత్మానంద, శ్రీ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం.

## ప్రభుత్వ జీఓ, నిబంధనలు తుంగలోకి తొక్కారంటూ డీఈఓకు ధర్మవరం క్రికెట్ క్రీడాకారులు వినతి

ధర్మవరంటౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త




డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ధర్మవరం క్రికెట్ జట్టు క్రీడాకారులు

ప్రభుత్వ జీఓ, నిబంధనలను ఎసీఎఫ్ జిల్లా సెక్రటరీలు తుంగలోకి తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్ణప్పకు ధర్మవరం క్రికెట్ జట్టు క్రీడాకారులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ.. ఇటీవల ధర్మవరం మండల ఉపాధ్యాయ క్రికెట్ పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పోటీల్లో కూడా ధర్మవరం క్రికెట్‌జట్టు గెలు పొందిందన్నారు. అయితే ఎసీఎఫ్ జిల్లా సెక్రటరీ ప్రభుత్వ నిబంధనలు, జీఓలను పట్టించుకోకుండా నిబంధనలను తుంగలోకి తొక్కి ఓడిపోయిన జట్టులోని వారిని కూడా వారి ఇష్టారాజ్యంగా ఎంపికచేసి మాకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఈ విషయాన్ని సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు కూడా పిర్యాదు చేస్తామని వారు తెలి పారు.

## నేడు యాదవ ఆత్మీయ సమ్మేళనం

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసప్ప యాదవ్

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో అఖిల భారతీయ యాదవ మహాసభ ఆత్మీయ సమావేశం ఘనంగా జరగనుంది. శనివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చంగా వెంగళరావు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యాదవులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదుగుదలకు తీసుకోవలసిన కార్యచరణ పై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని యాదవ సంఘం నాయకులు, యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆలయ శిఖరంపై కలశ సంప్రోక్షణ

బత్తలపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఆలయ శిఖరం పై కలశ సంరక్షణ నిర్వహిస్తున్న భక్తులు,కలశ సంప్రోక్షణ నిర్వహించడానికి నీటి బిందెలతో బారులు తీరిన మహిళలు

మండల కేంద్రమైన బత్తలపల్లిలోని వడ్డెర కాలనీలో బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా శనివారం కాలనీకి మహిళలచే కలశ సంప్రోక్షణ నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమాల్లో మొదటి రోజు వేద పండితులచే విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించగా రెండవ రోజున పెద్దమ్మ ఆలయంపై నూతనంగా నిర్మించిన ఆలయ శిఖరంపై కలశస్థాపన నిర్వహించారు. అనంతరం మహిళలు 108బిందెలనీటితో కలశ సంప్రోక్షణ నిర్వహించారు. వందలాది మంది మహిళలు కలశ సంప్రోక్షణ నిర్వహించడానికి నీటి బిందెలతో బారులుతీరారు. గత రెండు రోజులుగా వడ్డెర కాలనీలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. నిర్వహించారు.వడ్డెర కాలనీలోని పెద్దమ్మ ఆలయంలో శనివారం ఉదయం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహణ అనంతరం కలశస్థాపన, మండప ఆరాధన, వేదపారాయణం తదితర కార్యక్రమాలను వేదపండితులు మంజునాథశర్మ ఆధ్వర్యంలో గణేష్ శర్మ,శ్రీవస్తశర్మ, ఇతేష్ శర్మ,వంశీశర్మలచే వైభవోపేతంగా నిర్వహించారు.బొడ్రాయి విగ్రహాలను అయ్యప్పస్వామి ఆలయం నుంచి పెద్దమ్మ ఆలయంనకు చేర్చిన బొడ్రాయిలను ఆదివారం ఉదయాన బొడ్రాయిని ప్రతిష్టించనున్నారు. భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు కోరారు.

## తెదేపా పార్లమెంట్ కార్యదర్శి తలారి వెంకటలక్ష్మిని సత్కరించిన తెలుగు తమ్ముళ్లు ...!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



తలారి వెంకటలక్ష్మిని సత్కరిస్తున్న తెలుగు తమ్ముళ్లు

ధర్మవరం మండలం పోతుకుంట గ్రామానికి చెందిన తలారి వెంకటలక్ష్మిని ఇటీవల హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మండల పరిధిలోని ఫీల్డ్ అసిస్టెంట్లు శనివారం ఆమె స్వగృహానికి వెళ్లి శాలవా తో సత్కరించి బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెంకటలక్ష్మి మాట్లాడుతూ తెదేపానాయకులు నన్నుగుర్తించి ఈపదవిని కట్ట పెట్టినందుకు చాలా సంతోషంగా గర్వపడుతున్నాను అన్నారు. నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి అందరికీ న్యాయం చేస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేనిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్ రామాంజనేయులు. తెలుగు యువత రూరల్ అధ్యక్షుడు చిరంజీవి.టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు చిట్రా అశోక్ పాల్గొన్నారు.

## యాదవ కమ్యూనిటీ భవనానికి నిధులను కేటాయించండి,

ఎంపీ బీకే పార్థసారథికి విజ్ఞప్తి



ఎంపీ పార్థసారథితో మాట్లాడుతున్న యాదవసంఘంమండల నాయకులు

సోమందేపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం మండల నాయకులు హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథితో యాదవ కమ్యూనిటీ భవనానికి నిధులు కేటాయించాలని కోరడమైనది శనివారం మండలంలోని నక్కలగుట్ట కాలనీలో గోపాల్ యాదవ్ స్వగృహం నందు విచ్చేసిన హిందూపూర్ పార్లమెంట్ సభ్యులు డీకే పార్థసారథి కి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తూ ఈ సందర్భంగా యాదవ సంఘం మండల నాయకులు శ్రీకృష్ణుడి గుడి కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో కమ్యూనిటీ భవనానికి 30 లక్షలు కేటాయించడం జరిగిందని అయితే ఆ నిధులు తమకు ఏమాత్రం సరిపోక పోతున్నాయని అందుకోసం తమపై దయ ఉంచి కమ్యూనిటీ భవనానికి 50 లక్షలు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వీలైనంతగా నిధులను మంజూరు చేయడానికి సుముకంగా ఉన్నామని వెంటనే పనులను కూడా మొదలుపెట్టడానికి సిద్ధంగాఉండాలని అన్నిరకాలుగా అండదండగా ఉంటామని తెలియజేశారు మండల యాదవ సంఘం నాయకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు లక్ష్మీ నరసింహలు యాదవ్, మండల అధ్యక్షులు మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అపరప్ప యాదవ్,ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, యూత్ కమిటీ అధ్యక్షులు మైలార్ యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు ముత్యాల యాదవ్, ఓబులేష్ యాదవ్, రాజగోపాల్ యాదవ్,ఎల్ఐసి అంజి యాదవ్, రవి యాదవ్, శంకర యాదవ్, క్రిస్టఫర్ యాదవ్,వై రామాంజనేయులు, బోర్ గోపాల్, జెసిబి మారుతి, భక్తర్ వలి, రామాంజి చారి,తదితరులు ఉన్నారు.

## హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ

మధూడి బాలుర వెనుకబడి తరగతులకు చెందిన హాస్టల్‌ను ఎంపిడిఓ గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో భోజనం నాణ్యతగా ఉందా లేదా అని పరిశీలించారు. ప్రతి వారం గుడ్డు, చికెన్ అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన కూరగాయలతో, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని వార్డెన్ సికిందర్ బాషాకు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించడానికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని ఆ పౌష్టికాహారాన్ని సక్రమంగా విద్యార్థులకు చేర్చాలని ఎంపిడిఓ వార్డెన్‌కు సూచించారు. భోజనం పట్ల ఎంపిడిఓ సంతృప్తిని వ్యక్తం చేశారు.

## పెన్నహోబిళంలో వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

-పల్లకీ మోసిన దేవాదాయశాఖ జిల్లా ఏసీ, కార్యనిర్వహణ అధికారి

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి పల్లకీ మోస్తున్న జిల్లా ఏసీ మల్లికార్జున ప్రసాద్, ఈవో సి.ఎన్.తిరుమలరెడ్డి తదితరులు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పుష్య మాస సప్తమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహ స్వామి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నృసింహ స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి, ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ హీటర్ పేలడంతో పెను ప్రమాదం

కొత్తచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రంలోని మేదర వీధిలో చిన్నూరు పార్వతమ్మ ఇంటిలో బాడుగకు నివాసం ఉంటున్న కుమ్మర జగదీష్ శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో స్నానం చేయడానికి ఓ ప్లాస్టిక్ బకెట్ నందు వాటర్ హీటర్ పెట్టి మర్చిపోవడంతో అధిక టెంపరేచర్ గురి కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంటిలో ఉన్న వాషింగ్ మిషన్ ఫ్రిడ్జ్, టీవీ తదితర వస్తువులు కాలిపోవడం జరిగిందని స్థానికులు తెలిపారు స్థానికులు ఈసమాచారాన్ని ఫైర్ఇంజన్‌కి తెలియజేయడంతో హుటాహుటిలో వచ్చి మండల ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు ప్రమాదానికి గురైన ఆ కుటుంబానికి దాదాపు లక్ష రూపాయలు వరకు నష్టం వాటిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరారు.

## రెవెన్యూ రికార్డుల గదిగా మారుతున్న ఉరవకొండ సబ్‌జైలు..!

-శుభ్రం చేయించి రికార్డులను భద్రపరుస్తున్న రెవెన్యూ అధికారులు

-ఆధునికీకరించిన తరువాత 2017 నుంచి నిరుపయోగంగానే సబ్‌జైలు

ఉరవకొండ, డిసెంబర్లు 27 ప్రభాతవార్త



నిరుపయోగంగా ఉన్న సబ్‌జైలు ఆవరణాన్ని శుభ్రం చేసిన దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని గత 8 సంవత్సరాలుగా ఆలనా పాలనా లేక నిరుపయోగంగా వదిలేసిన సబ్‌జైలు మండల రెవెన్యూ రికార్డుల గదిగా మారనుంది. శనివారం రెవెన్యూ అధికారులు సబ్‌జైలు ఆవరణంతోపాటు జైలులోని నూతన శాశ్విత భవనాలను శుభ్రం చేయించి తహశీల్దార్ కార్యాలయం పాత భవనంలోని రికార్డుల గదిని అందులోకి మార్చేందుకుగాను రికార్డుల తరలింపును చేపట్టారు. నిరుపయోగంగా ఉన్న సబ్‌జైలులోని కింద గదుల్లో ఉన్న జైలు రికార్డులను మొదటి అంతస్తులోని సెంట్రీ డ్యూటీ గదిలోకి మార్చారు. కింద వైపున ఉన్న జైలు సూపరింటెండెంట్ గదితోపాటు వార్డర్లు, రికార్డు గదులను రెవెన్యూ రికార్డుల గదిగా మార్చుతున్నారు. ఉరవకొండలో 1910లో సబ్‌జైలు ప్రారంభంకాగా 2010లో 50 లక్షల రూపాయల నిధులతో ఆధునికీకరించారు. అప్పై వివిధ కారణాలతో 2017 ఫిబ్రవరి 22న జైలును పూర్తిగా మూసివేశారు. దీంతో సబ్‌జైలులోని బ్యారెక్‌లు శిథిలావస్థకు చేరుకొంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సబ్‌జైలును పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే రెండు మూడు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండగా కేవలం రెవెన్యూ రికార్డుల గదిగా మాత్రమే కొంత భాగాన్ని వినియోగించుకోవడానికి అనుమతిచ్చినట్లు తెలుస్తోంది. సబ్‌జైలును ఇలాగే వదిలేస్తే జైలు ప్రాంగణంలోని బ్యారక్‌లు, ఇతర నిర్మాణాలు పూర్తిగా శిథిలమైపోయే పరిస్థితులు ఉన్నాయి.

## వైకాపా సీనియర్ నాయకుడు మృతి

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



వైకాపా నాయకుడు రఫీ (ఫైల్‌ఫోటో)

గుత్తి పట్టణంలోని కె.ఎం. ఫంక్షన్ హాల్ సమీపంలో నివాసముండే సీనియర్ వైఎస్ఆర్‌సిపి నాయకుడు మహమ్మద్ రఫీ (45) అనారోగ్యం కారణంగా శనివారం మృతి చెందాడు. ఇతడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడు. చికిత్స నిమిత్తం కర్నూల్ తరలించగా అక్కడే మృతి చెందాడు. అతని మృతదేహాన్ని వైకాపా సీనియర్ నాయకులు మంజునాథరెడ్డి, మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, తదితరులు సందర్శించి నివాళులర్పించారు. అదేవిధంగా ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబానికి కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, శివ, నరేష్, నాయకులు రామాంజి, పోలీస్ అబ్దుల్, హరినాథ్‌రెడ్డి, అబ్దుల్‌రఫ్, సప్లయర్ మైను, షాషావలి, తదితరులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కోలాహలంగా ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

-హాజరైన పలువురు ముఖ్యనాయకులు

-ప్రమాణం చేయించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మల్లికార్జున



కార్యక్రమంలో మాట్లాడుతున్న కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

గుంతకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త

శ్రీకోదండరామస్వామి దేవాలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం కోలాహలంగా జరిగింది. శనివారం దేవాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్, ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, డాక్టర్ సెల్ అధ్యక్షురాలు పత్తి హిమబిందు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందన్నారు. లోకేంద్రనాథ్ తెరవెనక ఉండి పార్టీ కోసం ఎంతగానో శ్రమించారని కొనియాడారు. సభ్యులు దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సనాతన హైందవ ధర్మం కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించడానికి ముందుకు రావడమే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర పరిస్థితి బాగో లేకపోయినా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సామాజిక పెన్షన్లు, దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా లోకేంద్రనాథ్, మరో 7 మంది ధర్మకర్తల చేత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మల్లికార్జున ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తలారి మస్తానప్ప, బీజేపీ నాయకులు కొలిమి రామాంజనేయులు, హరిహరనాథ్, జనసేన నాయకులు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మైనారిటీల అభ్యున్నతి

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 27, ప్రభాతవార్త



కే ఇందాదుల్లా ఖాన్

కాంగ్రెస్ పార్టీ ద్వారానే మైనార్టీల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె ఇందాదుల్లా ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఇద్దరు ముస్లింలకు మంత్రి వర్గంలో చోటు కల్పించారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి ఒత్తిడితో ముస్లింలను దూరం చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న అత్తర్ చాంద్ బాషా కు కూడా చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది ముస్లిం నాయకులను అణిచివేతకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ముస్లింలపై సవతి తల్లి ప్రేమను చూపుతున్న తెలుగుదేశం పార్టీని వీడి ముస్లిం మేధావులు కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే మైనార్టీల కు రాజకీయ భవిష్యత్తు సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

అమరాపురం డిసెంబర్ 27 ప్రభాతవార్త

అమరాపురం పట్టణంలోని ప్రాథమిక పాఠశాల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజ్ తెలిపారు. ఈ శిబిరానికి కర్ణాటక చిత్రదుర్గం నుండి శ్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ జ్యోతి విజయ్ కుమార్ మరియు మండలానికి సమీప కర్ణాటక పావగడ నుండి జనరల్‌ఫిజిషియన్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఓంకార్ నాయక్ హాజరవుతారని వారు తెలిపారు. ఈ విషయమై మండలంలో ఆటోలో కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు.కావున ఈఅవకాశాన్ని మండలంలోనిరోగులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత వైద్య శిబిరం కూటమి సభ్యులు కోరారు.

## 5న కోనసీమలో వక్కసాగు సదస్సుకు రైతువక్తగా ఉగ్రనరసింహ

అమరాపురం డిసెంబర్ 27ప్రభాతవార్త




జిల్లా తెలుగు రైతు కార్యదర్శి దృశ్యం

తెలుగు రాష్ట్రాల్లో వక్క సాగు విలువల జోడింపు మార్కెటింగ్ మరియు రైతుల వ్యాపారుల సమ్మేళనం మరియు ఎఫ్ఈఓ ఏర్పాటు అంశాలతో ప్రత్యేక సదస్సును జనవరి 5న కోనసీమ జిల్లా వేములపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రైతు వక్తలుగా సత్యసాయి జిల్లా నుండి అమరాపురం మండలం గౌడనకుంట గ్రామానికి చెందిన తెలుగు రైతు జిల్లా కార్యదర్శి, అమరాపురం వక్క సుగంధ ద్రవ్యాల సంఘం అధ్యక్షుడు ఉగ్ర నరసింహ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. అదేవిధంగా ఏలూరు జిల్లా ఆదర్శ వక్క రైతువిజయ సారథి, కోనసీమ జిల్లా దొరయ్య చౌదరి, తమిళనాడు కోయంబత్తూరు విజయకుమార్ రైతు వక్తలుగా పాల్గొన్నవారు. ప్రధాన వక్తలుగా ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ కార్యదర్శి చిరంజీవ్ చౌదరి, సిపిసిఆర్ఐ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పి చౌడప్ప లు పాల్గొంటున్నారు. అమరాపురం మండలం నుండి కోడలకుంట ఉగ్రనరసింహ ఈ సదస్సులో పాల్గొని ఈ ప్రాంత వక్క రైతుల సమస్యలను మరియు మార్కెటింగ్ వ్యవస్థ తదితర వివరాలు సదస్సులో తెలియజేయడం ద్వారా రాష్ట్ర శాఖ అధికారులు పాల్గొంటున్నందున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవకాశం ఉంది.

## రేపు జనసేన పార్టీ మండల నూతన కార్యాలయం ప్రారంభం

బుక్కపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



విలేకరులతో మాట్లాడుతున్న జనసేన పార్టీ బుక్కపట్నం మండల కన్వీనర్ అల్లాడి జయరాం

మండల కేంద్రమైన బుక్కపట్నం లో సోమవారం జనసేన పార్టీ మండల నూతన కార్యాలయంను ప్రారంభించనున్నట్లు ఆపార్టీ మండల కన్వీనర్ అల్లాడి జయరాం, నాయకులు తెలియజేశారు. 29వ తేదీ ఉదయం 10. 30గంటలకు ముహూర్తం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకంమధుసూదన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయ కర్త పత్తి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిలు జిల్లా కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు టౌన్ కమిటీ అధ్యక్షులు ఆరు మండలాల కమిటీల సభ్యులు వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు విచ్చేస్తున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జనసేన టిడిపి భాజపా నాయకులుకార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నాం.

## పరిగిలో అయ్యప్ప మండల పూజ



మండల పూజలో అయ్యప్ప స్వాములు

పరిగి డిసెంబర్ 27(ప్రభాత వార్త):

సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రం లో ని అయ్యప్ప దేవాలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప మండల పూజ కార్యక్రమం జరిగింది కాయక్రమంలో,కళశ,యజ్ఞ యాగాది హోమం క్రతువులు నిర్వహించి, మహమంగళ హారతి, సర్వ జనులకు అన్న ప్రాసద సంతర్పణం నిర్వహించారు,గురుస్వామి మాట్లాడుతూ,గ్రామం పాడిపంటలతో వెలసిల్లాలని సమస్త జీవ కోటి సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్పస్వామి చల్లని దీవెనలు ప్రతి ఒక్కరి పైన ఉండాలని వేడుకోవడం జరిగిందని , అత్యంత భక్తి శ్రద్దలతో మండకాలం దీక్షలో ఉన్న స్వాములు స్వామి కృపకు పాత్రులయ్యారు,పూల పల్లకిగ్రామోత్సవం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో గురుస్వామి నరసింహ మూర్తి , లింగారెడ్డి, జగదీశ్, గ్రామ ప్రజనీకం పెద్దాఎత్తున్న పాల్గొన్నారు.

## జనవరి 5న జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ ఎన్నికలు

పుట్టపర్తి, డిసెంబర్ 27, ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఎన్జీజీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ ఎన్నికలు జనవరి 5వ తేదీన నిర్వహించడం జరుగుతుందని తాత్కాలిక అధ్యక్షుడు లింగా రామ్మోహన్ తెలియజేశారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ను ఎన్నికల అధికారులు వేణుగోపాల్, ప్రసాద్ యాదవ్ లు తెలియజేయడం జరిగిందన్నారు. సత్య సాయి జిల్లాలోని ఏడు తాలూకాలో ఏపిఎన్జీజీవో కార్యవర్గ ఎన్నికలు ముగిసినందున సత్యసాయి జిల్లా కార్యవర్గ ఎన్నికలను జనవరి 5వ తేదీన పుట్టపర్తి నందు నిర్వహించబడును కావున జిల్లాలోని ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై ఆశావాహులు ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించుటకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సంబరాల్లో...జెండా ఆవిష్కరణ

-గోరంట్ల వేడుకల్లో పాల్గొన్న...సిపిఐ జిల్లా నేత బాలస్వామి

గోరంట్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త



జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నేతలు

భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ వంద సంవత్సరాల వేడుకల్లో భాగంగా గోరంట్ల మండల కేంద్రంలో గోరంట్ల సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యసాయి జిల్లా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి పాల్గొని సిపిఐ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో భాగంగా గోరంట్ల మండలంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ 1925లో సిపిఐ పార్టీ ఏర్పడి ఎన్నో నిర్బంధాలు ఎన్నో పోరాటాలు ఎన్నో ఒడిదుడుకులుతో ఈరోజుకు వంద సంవత్సరాలు పూర్తిచేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెడుతోందన్నారు. సిపిఐ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో లక్షలాదిమందితో నిర్వహించనున్న బహిరంగ సభలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ముగింపు కార్యక్రమంలో గోరంట్ల మండల ప్రజానికము పార్టీ కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు కిష్టప్ప, మనోహర, చేనేత కార్మిక సంఘం నాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సిమెంట్ రోడ్లతో పల్లెలు ముస్తాబు

-మంత్రి సవితమ్మ చొరవతో...గౌనివారిపల్లిలో రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్లకు భూమిపూజ -టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో కార్యక్రమాలు -హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ తిరుపాల్

గోరంట్ల, డిసెంబర్ 27 ప్రభాతవార్త



భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కన్వీనర్



రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో మండల నాయకులు

మంత్రి సవితమ్మ చొరవతో గోరంట్ల మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ వచ్చిందని టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి అభిప్రాయపడ్డారు. గోరంట్ల మండలంలోని గౌనివారిపల్లి పంచాయతీ కేంద్రంలో శనివారం మంత్రి సవితమ్మ చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 10 లక్షల నిధులతో గౌనివారిపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, స్థానిక సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామం ఏదైనా అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకతీతంగా ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి సమానంగా చేసుకుంటూ వెళుతున్నామని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, నిమ్మల శ్రీధర్, నాగేనాయక్, మండలపల్లి గంగాధర్, నాగభూషణ్, ఉత్తమరెడ్డి, రోహిత్, కురుబ మహేంద్ర, మామిడికాయల హరి, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 27-12-2025 PM 10:42 Page 1



## అధైర్యపడకండి పార్టీ అండగా ఉంటుంది

హిందూపురం టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



పెద్దిరెడ్డికి సమస్యలు వివరిస్తున్న సీఎన్వీ నాగరాజు భార్య

హిందూపురం పట్టణం వైఎస్ఆర్ సీపీకి చెందిన 31 వ వార్డు కౌన్సిలర్ చెన్నమ్మ భర్త సిఎన్వి నాగరాజు ఓ కేసులో గత కొద్ది నెలలుగా హిందూపురం సబ్ జైలులో ఉన్నాడు. దీంతో శనివారం వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సీఎన్వీ నాగరాజు సతీమణి కలిశారు. పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి భరోసా కల్పించారు.

## పేట ఆలయం హుండీ ఆదాయం 1.8 లక్షలు

హిందూపురం టౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఆలయ హుండీ లెక్కిస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ హుండీని శనివారం లెక్కించారు 9 నెలలకు గాను ఆలయ హుండీ ఆదాయం 1,83,982 వచ్చినట్లు హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారి నరసింహారాజు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి, కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నవీన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ బాబు జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు



కేక్ కట్ చేస్తున్న హరీష్ బాబు

బత్తలపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

బత్తలపల్లి మండలం, మాల్యవంతం గ్రామ సమీపంలో ఉన్న కాశినాయన ఆశ్రమంలో, వెంకట చౌదరి ఆధ్వర్యంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హరీష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని ఆశ్రమ ప్రాంగణంలో ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న సాధువులు, నిరాశ్రయులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, భోజన వసతి కల్పించారు. ఈ సేవా కార్యక్రమం పట్ల హాజరైన వారు హర్షం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా వెంకట చౌదరి మాట్లాడుతూ, హరీష్ బాబు ఎల్లప్పుడూ ప్రజాసేవనే పరమావధిగా భావించి పనిచేస్తున్న నాయకుడు. ఆయన జన్మదినాన్ని సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం ఎంతో సార్థకమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధ్యక్షులు ఆకులేటి భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు కోటి బాబు, ఆకులటి వీరనారప్ప, కావేటి మల్లికార్జున, రామకృష్ణ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల అభ్యర్థన మేరకే కొత్త వీధిలైట్ల ఏర్పాటు

ధర్మవరంటౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త



రంగాథియోటర్ వెనుక కొత్త వీదిలైట్లు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పట్టణంలోని రంగాథియోటర్ వెనుక బ్రహ్మంగారి గుడి సమీపంలో కొత్త వీధిలైట్లు మున్సిపల్ సిబ్బంది ఏర్పాటుచేశారు. బ్రహ్మంగారి గుడి వెనుక వీదిలైట్లు లేక చెరువులోనుంచి రాత్రి సమయాల్లో పాములు వస్తున్నాయని వీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు స్థానికులు 23వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ అద్రమహేశ్‌కు తెలియజేశారు. ఆయన ఈవిషయాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ దృష్టికితీసుకెళ్లారు. దీంతో పరిటాల శ్రీరామ్ ఆదేశాలమేరకు మున్సిపల్ సిబ్బంది కొత్తగా ఏడు వీధిలైట్లను ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానికులు పరిటాలశ్రీరామ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఉరవకొండలో 'హిందూ సమ్మేళనం'

-హాజరుకానున్న కరిబసవరాజేంద్రస్వామి, కళ్యాణస్వామి

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త

ఆర్.ఎస్.ఎస్.ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉరవకొండ పట్టణంలోని పోలీస్ మైదానంలో ఆదివారం మధ్యాన్నం 3 గంటల నుండి హిందూ సమ్మేళనం జరుగుతుందని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి గవిమఠం ఉత్తరాధికారి డా॥కరిబసవరాజేంద్రస్వామి, కమ్మరచేడు మఠం కళ్యాణస్వామి ముఖ్య అతిథులుగా, ఆర్.ఎస్.ఎస్ ప్రాంత కార్యవహ వేణుగోపాల్‌నాయుడు ప్రధాన వక్తగా హాజరవుతారన్నారు. హిందూ సమ్మేళనం సందర్భంగా అమ్మ తొలిదైవం, బృందావన మహిళా కోలాటం వారిచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతిని అందుకే స్వామి వివేకానంద హిందూవులుగా జీవించు-హిందువునని గర్వించు అని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 1922 నుండి పని చేస్తోందన్నారు. ప్రతిఒక్కరూ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు.

## జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీకి ఘన సన్మానం

అగళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



ఘన సన్మానం చేస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఇరిగేపల్లి శ్రీనివాసమూర్తిని ఇటీవల తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి సహకారంతో పార్టీ గుర్తించి తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించింది. నూతనంగా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎంపికైన శ్రీనివాస్‌మూర్తిని మాజీ సర్పంచు కల్లప్ప, రామాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు డా.రామకృష్ణప్ప, ఏపిఒ మంజునాథ్, టిఎలు గిరి, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు మధు, శివ, లింగప్ప తదితరులు సన్మానించారు.

## అయ్యప్ప ఆలయంలో అన్నదానానికి సహకారం

-అన్నదాన సేవా సమితి బాధ్యులు మీనుగ వెంకటేశులు

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో మాలదారులకు కొనసాగుతున్న నిత్యన్నదాన కార్యక్రమానికి త్రివేణి నీలకంఠప్రసాద్ తమ తల్లి జ్ఞాపకార్థం సహకారం అందించారని అన్నదాన సేవా సమితి బాధ్యులు, మడకశిర పంచాయతీరాజ్ డీఈఈ మీనుగ వెంకటేశులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారితో పాటు సున్నా బాలాజీ, ఉల్లిగడ్డల వలీసాహెబ్, మీనుగ లాలుస్వామి, మల్లికార్జున, భాస్కర్, మారుతి, కార్తీక్ తదితరులు కూరగాయలు, పాలు, పెరుగు ఇతరత్రా నిత్యవసరాలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవా సమితి సభ్యులు తొండ్లం రామస్వామి, నాగముని, మీనుగ ప్రియతమ్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా ఎం.బి.చెన్నరాయుడు

-సహాయ కార్యదర్శిగా డి.సుల్తాన్ ఎన్నిక

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త





ఎం.బి.చెన్నరాయుడు, డి.సుల్తాన్

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శిగా ఎం.బి.చెన్నరాయుడు, సహాయ కార్యదర్శిగా డి.సుల్తాన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పార్వతీప్రసాద్ నూతన కార్యవర్గాన్ని వెల్లడించారు. పార్టీ నియోజకవర్గ సభ్యులుగా గెన్నే మల్లేసిన మల్లికార్జున, రమణ, నూర్జహాన్, హసేన్‌బాషా, బసవరాజు, రసూల్, చందు, అశ్వర్థమ్మ, మోహన్‌లతోపాటు ఆహ్వానితులుగా రామాంజినేయులు, పురిడి తిప్పయ్య, ప్రసాద్, మరో 30 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ నూతన కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు, సహాయ కార్యదర్శి డి.సుల్తాన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే అజెండాగా వాటి పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో పార్టీను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గెన్నే మల్లేసి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా మెరుగైన సౌకర్యాలు

-దేవాదాయశాఖ జిల్లా ఏసీ, ఫెస్టివల్ ఆఫీసర్ మల్లికార్జున ప్రసాద్

-లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన



ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను పరిశీలిస్తున్న దేవాదాయశాఖ జిల్లా ఏసీ, ఫెస్టివల్ ఆఫీసర్ మల్లికార్జున ప్రసాద్, ఆలయ ఈవో సి.ఎన్.తిరుమలరెడ్డి తదితరులు

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త

స్వామివారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా వేల సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందు లు కలుగకుండా మెరుగైన సౌకర్యా లు కల్పించడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్, ఫెస్టివల్ ఆఫీసర్ మల్లికార్జున ప్రసాద్ తెలిపారు. ఈనెల 30వ తేదీన జరిగే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. క్యూలైన్ల ఏర్పాటు, ప్రసాద పంపిణీ తదితర అంశాలపై కర్నూల్ ఉప కమీషనర్ కార్యాలయం పర్యవేక్షకులు, ఆలయ ఇంచార్జ్ ఈవో సి.ఎన్.తిరుమలరెడ్డితో చర్చించారు. భక్తులందరికీ సులభంగా శ్రీవారి దర్శనం అయ్యేలా చేపట్టాల్సిన పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, జూనియర్ సహాయకులు మారుతీ సిబ్బంది ఉన్నారు.

## నేడు ఆర్డీటీ ఆధ్వర్యంలో జూడో లీగ్ టోర్నమెంటు

-జూడో క్లబ్ ఇంచార్జ్, వ్యాయాయ ఉపాధ్యాయురాలు హాలీమా

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త



జూడో క్లబ్ ఇంచార్జ్, వ్యాయాయ ఉపాధ్యాయురాలు హాలీమా

ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం అనంతపురం ఆర్డీటీ ఆధ్వర్యంలో జూడో లీగ్ టోర్నమెంటు జరుగుతుందని జూడో క్లబ్ ఇంచార్జ్, వ్యాయాయ ఉపాధ్యాయురాలు హాలీమా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, బెలుగుప్ప, వజ్రకరూరు మండలాల నుండి దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ టోర్నమెంటులో పాల్గొంటారన్నారు. అనేక సంవత్సరాల తరువాత ఉరవకొండ జూడోను పునః ప్రారంభించడంతో అనేక మంది జూడో నేర్చుకోవడానికి వస్తున్నారని ఆమె వివరించారు.

## రుణాలు ఇప్పించడమే కాదు. రికవరీ కూడా చేయించాలి

సిబ్బందికి సూచించిన పీడీ నాగరాజు

ధర్మవరంటౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త



మాట్లాడుతున్న మెప్మా పీడీ నాగరాజు

పొదుపు మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించడమే కాదు, వాటిని రికవరి చేయించే బాధ్యత తీసుకోవాలని మెప్మాపీడీ నాగరాజు సిబ్బందికి సూచించారు. ఉమ్మడిజిల్లా పీడీగా నాగరాజు బాధ్యతలు స్వీకరించిన తరువాత పుట్టపర్తికి వెళ్తు శనివారం ధర్మవరంమున్సిపల్ కార్యాలయం లోని మెప్మా విభాగాన్ని తనిఖీచేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమయ్యారు. మున్సిపాలిటీలో ఎన్ని పొదుపు సంఘాలున్నాయి. ఎంత మంది సభ్యులు ఉన్నారు. ఇంతవరకు రుణాలు ఎంత ఇప్పించారు. వాటిని తిరిగి బ్యాంకులకు చెల్లించేలా చర్యలు తీసుకుటున్నారా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆర్పీల నియామకం ఎంతవరకు వచ్చిందని.. ఇంకా ఉంటే త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మెప్మావ్యవస్థకు చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీఆర్ఓ విజయ్ బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకోవడానికే మంత్రి కుటుంబంపై ఆరోపణలు

-విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేపై ధ్వజమెత్తిన టీడీపీ నాయకులు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 27 ప్రభాతవార్త

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తన ఉనికిని కాపాడుకోవడానికే మంత్రి పయ్యావుల కేశవ్ కుటుంబంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడి కోట్ల రూపాయలు దోచుకుంది ఎవరో అందరికీ తెలుసన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదరి శ మోపిడి జంగడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్లు దేవినేని పురుషోత్తం, రేగటి నాగరాజు, మాజీ ఎంపీపీ కె.జె.కుళ్లాయప్ప, సీనియర్ నాయకులు యేళ్ల తిమ్మప్ప, ఎం.వరప్రసాద్, పి.నిరంజన్‌గౌడ్, లత్తవరం చంద్రశేఖర్ తదితరులు మాట్లాడారు. 2004 నుంచి 2025 మధ్య ప్రజల చేతిలో తిరస్కరణకు గురై పయ్యావుల కేశవ్ చేతిలో నాలుగుసార్లు ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యేకు జ్ఞానోదయం కలుగలేదన్నారు. ఆయన నియోజకవర్గంలో అసెంబ్లీకు పోటీ చేసినప్పటి నుండే ప్రశాంతమైన గ్రామాల్లో కక్షలు, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీల మధ్య విద్వేషాలు మొదలయ్యాయన్నారు. గాలిమరలు, అంగన్‌వాడీ, ఆశ ఉద్యోగాలకు లక్షలాది రూపాయలు కమీషన్లు వసూళు చేసుకోవడం, రియల్ వ్యాపారులను బెదరించి లక్షల రూపాయలు అక్రమ వసూళ్లకు పాల్పడి భూ దందాలు చేసింది మాజీ ఎమ్మెల్యే కుటుంబమేనని ఆరోపించారు. పయ్యావుల కేశవ్ కుటుంబం పుట్టకతోనే కౌకుంట్ల షావుకార్లుగా పేరుందని వారికి ఎవరివో భూములు కాజేయాల్సిన అవసరం లేదన్నారు. మంత్రి కుటుంబాన్ని విమర్శి ంచే ముందు మీ స్థాయి ఏంటో, మంత్రి పయ్యావుల కేశవ్ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని లేకుంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, నాయకులు యర్రగుంట్ల వెంకటేష్, నెట్టం రాంబాబు, చాబాల ఎర్రిస్వామి, ఇంద్రావతి ఓబులేసు, ఎం.రామాంజినేయులు, పల్లా నరసింహులు, సురేంద్ర, ప్యాపిలి నాగేంద్ర, వేల్పుల శ్రీనివాసులు, సి.నాగేశ్వరరావు, నిమ్మల ప్రసాద్, కె.ఖలంధర్, పామిడి నూర్, కుమారస్వామి, మణిచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఖైరేవులో భూ రీసర్వేపై రైతులకు అవగాహన

శెట్టూరు, డిసెంబర్ 27 ప్రభాతవార్త





రీసర్వే పై రైతులకు అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

రాష్ట్ర ప్రభుత్వం భూరీసర్వే ప్రక్రియను ప్రారంభించిన విషయం అందరికి తెలిసిన విషయ మే అందులో భాగంగా నాల్గవ విడత రీసర్వేను వచ్చే జనవరి 02 వ తేదిన రీసర్వే ప్రక్రియను పునఃప్రారంభించనుంది. అందుకోసం ముందే రీసర్వేపై ప్రజలను,రైతులను మేల్కొల్పే దిశగా తహసీల్దార్ ఈశ్వరమ్మ మండల పరిధిలోని ఖైరేవు గ్రామంలో ఉన్న రైతులకు, ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... భూములున్న ప్రతీ ఒక్కరు రీసర్వే పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే గతంలో రైతులు రాస్తాలకు కొలతలకు చాలా ఇబ్బందులు పడుతుండేవారు. ఈ రీసర్వే లో అలాంటి సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించేవిదంగా కృషి చేస్తామన్నారు. కావున రీసర్వే కార్యక్రమాన్ని ప్రతీరైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ.గౌతమ్ విఆర్వో రఘు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని 20 గొర్రెలు మృతి

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గొర్రెలు మృతి చెందిన దృశ్యం

మండలంలోని కొత్తపేట గ్రామ శివారు ప్రాంతంలోని 63వ జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు టిప్పర్ గొర్రెల మందను ఢీకొనడంతో దాదాపు 20 గొర్రెలు మృతి చెందాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రమేష్, గోవిందు, కిట్ట అనే గొర్రెల కాపరులకు చెందిన గొర్రెలు రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు టిప్పర్ ఢీకొంది. ఈ సంఘటనలో దాదాపు రెండు లక్షల రూపాయలు విలువైన గొర్రెలు మృతి చెందాయి. సంఘటనా స్థలిని ఎస్ఐ సురేష్‌బాబు పరిశీలించారు. బాధితులను టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పరామర్శించారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా భద్రతే... పోలీసు బాధ్యత...

ధర్మవరంటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టూ టౌన్ సీఐ రెడ్డెప్ప

మహిళలు, ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యతగా భావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని టూ టౌన్ సీఐ రెడ్డెప్ప తెలిపారు. ధర్మవరం పట్టణంలోని దుర్గానగర్ లో శనివారం రాత్రి జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ రెడ్డెప్ప మాట్లాడుతూ మహిళల భద్రత, మాదక ద్రవ్యాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు, సైబర్ సేఫ్టీ, రోడ్డు సేఫ్టీ, శక్తి యాప్, డిజిటల్ మోసాలు, మహిళలు, బాలికలపై జరిగే నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు, ఫోక్సో కేసులు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్లపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. వార్డులలో అందరూ కలిసిమెలసి ఉండాలని ఎవరు గొడవలకు వెళ్లకూడదన్నారు. తమ పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 112కు సమాచారం అందించాలన్నారు. మీ భద్రతే మాకు ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ పోలీసులు, దుర్గానగర్ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

గుత్తి, డిసెంబర్ 27 ప్రభాతవార్త



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతాల్లోనినప్రజలకు మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, ఎంపిడిఒ ప్రభాకర్, తదితరులు పేర్కొన్నారు. మండలంలోని గాజులపల్లి గ్రామంలో శనివారం 15వ ఆర్థిక సంఘం నిధులు 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ గావించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నారాయణస్వామి, మాజీ ఎంపిటిసి వెంకటనారాయణ, మండల కన్వీనర్ లక్ష్మిరంగయ్య, నాయకులు రంగారెడ్డి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమిపూజ

గుంతకల్లు, డిసెంబర్ 27 ప్రభాతవార్త



డ్రైనేజీ నిర్మాణం పనులకు భూమిపూజ చేస్తున్న నారాయణస్వామి

పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కసాపురం గ్రామ బస్టాండ్ వద్ద 50 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి శనివారం భూమిపూజ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్‌లు గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి మస్తానప్ప, కేశప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, ఎంపిడిఒ దేవదాస్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు కసాపురం రోడ్డు టీటీడీ ఎదురుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నిర్మాణానికి నారాయణస్వామి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, ప్రజలకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఆయన పేర్కొన్నారు.

## సీఐటీయూ నాయకులకు సంధారాఘవ విరాళం

ధర్మవరంటౌన్, డిసెంబరు 27 ప్రభాతవార్త



సీఐటీయూ నాయకులకు విరాళాన్ని అందజేస్తున్న చేనేతప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ

విశాఖపట్నంలో ఈ నెల 31నుండి జనవరి 4వతేదీ వరకు జరిగే సీఐటీయూ ఆలిండియా మహాసభలకు పట్టణానికి చెందిన చేనేత ప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘవ విరాళాన్ని అందజేశారు. శనివారం సీఐటీయూ నాయకులు అయూబ్ ఖాన్, రఫీ, మేకలబాబు, ముకుంద, ఆలిండియా మహాసభలలో భాగంగా లక్ష్మీఓబుళేశు,ప్రసాద్ తదితరులు సంధారాఘవను కలిశారు. దీంతో ఆయన రూ.5వేలు విరాళం అందజేశారు.

## ఆకతాయిలు రోడ్డుపక్క నిప్పు పెట్టడంతో బూడిదవుతున్న అడవులు

స్పందించి మంటలను ఆర్పుతుతున్న అగ్నిమాపక అధికారులు

అగ్నిమాపక అధికారుల చర్యలకు అభినందిస్తున్న ప్రజలు

పెనుకొండ డిసెంబర్ 27 (ప్రభాతవార్త)



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక అధికారులు

పెనుకొండ పట్టణ సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న అడవులకు రోడ్డు సమీపంలో శనివారం ఆకతాయిలు నిప్పు అంటించారు. ఆమంటలు పెద్దవై సమీపంలోని అడవికి విస్తరించడం గమనించిన ఒక సివిల్ కానిస్టేబుల్ అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఫైర్ ఆఫీసర్ వెంకటేశులు స్పందించి ఫైర్ ఇంజన్ తో సహా అగ్నిమాపక సిబ్బందితో మంటలు వ్యాపిస్తున్న ప్రాంతానికి వెళ్లి వెంటనే మంటలు ఆర్పివేశారు. అడవులకు మంటలు వ్యాపించకుండా తక్షణ చర్యలు చేపట్టిన ఫైర్ ఆఫీసర్ వెంకటేశులను పలువురు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది జందార్ రంగస్వామి, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు పెడితే కఠిన శిక్షలు తప్పవు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్

డ్రోన్ ద్వారా పర్యవేక్షణ జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్

పుట్టపర్తి, డిసెంబరు 27 , ప్రభాతవార్త

అడవికి నిప్పు పెడితే కఠిన శిక్షలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో శనివారం జిల్లా అటవీ శాఖ అధికారి టి. చక్రపాణి ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా అటవీ పరిరక్షణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అడవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అటవీ శాఖతో పాటు రెవెన్యూ, పంచాయతీ, డ్వామా తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అడవికి నిప్పు పెట్టే వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 ప్రకారం కేసులు నమోదు చేసి, కనీసం మూడు నెలల జైలు శిక్ష విధించేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అడవిలో అగ్ని ప్రమాదాలు జరిగితే వృక్షజాతులు, జంతుజాలం నాశనం కావడమే కాకుండా, వన్యప్రాణులు జనావాసాల్లోకి రావడం వల్ల మానవ వన్యప్రాణుల సంఘర్షణకు దారి తీసే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని అడవుల పరిరక్షణకు డ్రోన్ కెమెరా నిఘాను ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా నిప్పు పెట్టినప్పుడు ఏ ప్రదేశంలో నిప్పు పెట్టారు, ఎంత విస్తీర్ణంలో ఉంది, నిప్పు పెడుతున్న మనుషులను గుర్తించడానికి డ్రోన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే సమావేశంలో వన్యప్రాణులుమనుషుల మధ్య సంఘర్షణను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన "హనుమాన్ ఫౌండేషన్"పై సమావేశంలో చర్చించారు. ఈ ఫౌండేషన్‌లో భాగంగా పెనుకొండ కేంద్రంగా ఒక రాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ టీమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, సామాజిక వన విభాగం అటవీ అధికారి శ్రీనివాసులు, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డ్వామా, పంచాయతీ, విద్య, ఫైర్ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

